సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జనవరి 31: బస్తీలు, కాలనీల్లో డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. బుధవారం రాంనగర్ డివిజన్ మేదరిబస్తీ, కెప్టెన్‌కుక్ హోటల్ వద్ద రూ. 16 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ పనులను వెంటనే ప్రారంభిస్తున్నామన్నారు. అవసరమైన చోట పైపులైన్ నిర్మాణాల తరువాత రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి, జల మండలి డీజీఎం మోహన్‌రాజ్, మేనేజర్ శివ, బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, దామోదర్‌రెడ్డి, ముదిగొండ మురళీ, ఎర్రం శేఖర్, అరుణ్, మధు, శంకర్ ముదిరాజ్, సత్యనారాయణ, టీవీ రాజు, శ్రీకాంత్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేదరిబస్తీలో డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

కార్వాన్ ఎమ్మెల్యే పర్యటన

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్, టోలిచౌకి డివిజన్లలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీరు, డ్రైనేజీ, సివరేజి పైపులైన్ల సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. సమస్యల పరిష్కరించడానికి అధికారులు చొరువ చూపాలని ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ఆదేశించారు.

- మెహిదీపట్నం జనవరి 31

సికింద్రాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శిగా జగదీశ్‌బాబు

డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ చేతులు మీదుగా నియమాకపత్రాన్ని అందుకుంటున్న గుండు జగదీశ్‌బాబు

చిక్కడపల్లి, జనవరి 31 : కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాంధీనగర్‌కు చెందిన గుండు జగదీశ్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ నియమాకపత్రాన్ని జగదీశ్‌బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా గుండు జగదీశ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్, సుధాకర్, శీలం సత్యనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మారిశెట్టి నర్సింగ్‌రావు, అభిషేక్ కెనెడి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

వివేక్‌వర్ధిని ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు సత్వలేకర్ స్మారకార్థం బుధవారం జాంబాగ్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. సత్వలేకర్ స్మారకార్థం రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యాధర్, బీజేవైఎం నాయకులు నవీన్ భండారి, తదితరులు పాల్గొన్నారు.

- అబిడ్స్, జనవరి 31

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు సన్మానం



నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ మిర్జారహమత్‌అలీబేగ్, కార్వాన్, బహదుర్‌పురా ఎమ్మెల్యేలు కౌసర్ మొహినుద్దీన్, మహ్మద్ మొబిన్‌లను బుధవారం దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

- అబిడ్స్, జనవరి 31

వైభవంగా సుందరకాండ కార్యసిద్ధి హోమం

చిక్కడపల్లి, జనవరి 31 : చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో శత హనుమాన్ చాలీసా సహిత శ్రీమత్ సుందరకాండ కార్యసిద్ధి హోమం అత్యంత వైభవంగా కొనసాగుతున్నది. బుధవారం ఉదయం 9 గంటలకు అష్టోత్తర హనుమాన్ చాలీసా సహిత సుందరకాండ హోమం, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాథం పాల్గొనగా ప్రధాన అర్చకులు బుగ్గా లక్ష్మీపతి శర్మ, కందాల వెంకటాద్రి, ఎస్‌బీవీఎన్ ఆచార్య, రాజశేఖరశర్మ హోమం నిర్వహించారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను సన్మానిస్తున్న సి.వినయ్‌కుమార్

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

చిక్కడపల్లి,జనవరి31 రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులపై ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎన్ఎస్‌యూఐ నగర కార్యదర్శి సి.వినయ్‌కుమార్ బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని వినయ్‌కుమార్‌కు సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

శ్రీనివాసనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జనవరి 31 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో రూ. 40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. శ్రీనివాసనగర్ కాలనీలో రూ. 20 లక్షలు, వినాయకనగర్‌లో రూ. 20 లక్షలతో సీసీ రోడ్లను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్తీల్లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, వాటర్‌వర్క్స్ మేనేజర్ మాజిద్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహా ఆవిష్కరించారు. వేదిక నాయకులు బోనం బన్నీ, మెరుగు శ్రీనివాస్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

- చిక్కడపల్లి, జనవరి 31

యోగా పోటీల విజేత సరోజిని మహావిద్యాలయ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఉస్మానియా యూనివర్సిటీ అంతర కాలేజీల యోగా టోర్నీలో సరోజినీ నాయుడు వనితా మహిళా విద్యాలయ విజేతగా నిలిచింది. బుధవారం జరిగిన యోగా పోటీల్లో సరోజినీ విద్యాలయం 917 పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా, యూనివర్సిటీ కాలేజీ ఫర్ వుమెన్(888), సెయింట్ ఆన్స్ డిగ్రీ అండ్

పీజీ కాలేజీ(882) వరుసగా రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి.

ఘనంగా అరబిక్ భాషా దినోత్సవం

చిక్కడపల్లి, జనవరి 31: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో అరబిక్ భాష విభాగం ఆధ్వర్యంలో బుధవారం అరబిక్ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇప్పూ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అరబిక్ మత పరమైన భాషకాదని, చారిత్రక, ప్రాచీనమైన భాష అని అన్నారు. ఈ సందర్భంగా 'ఆకాశవాణిలో నా వాణి' పుస్తకాన్ని ప్రొఫెసర్ జహంగీర్ ఆవిష్కరించారు. అనంతరం జహంగీర్‌ను బీఆర్ అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ భవానీ, తదితరులు

ప్రొఫెసర్ సయ్యద్ జహంగీర్‌ను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ భవాని, తదితరులు

ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అరబిక్ భాష అధ్యక్షుడు ఎంఎఫ్ రహమాన్, కె.కవిత, డాక్టర్ పి.మాధవి, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

చిక్కడపల్లి, జనవరి 31 : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఇందుకోసం రూ. 10 కోట్లు కేటాయించాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంజీవ్‌నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్ జయంతిని అధికారంగా నిర్వహించి ఆరోజు సెలవు దినంగా ప్రకటించాలన్నారు. సమావేశంలో అధ్యక్షుడు రాంబాబునాయక్, త్రిసభ్య కమిటీ నాయకులు చిన్నబాబునాయక్, ప్రేమ్‌చంద్ నాయక్, సైదానాయక్, గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, నాయకులు వెంకన్ననాయక్, హుస్సేన్‌నాయక్, రఘురాం రాథోడ్, రాజేశ్‌నాయక్, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సేవాలాల్ సేన నాయకులు

మల్లేపల్లిలో జీహెచ్ఎంసీ అధికారుల పర్యటన

అబిడ్స్/మెహిదీపట్నం, జనవరి 31: నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టేలా చూడాలని అధికారులను కోరారు. మెరుగైన పారిశుధ్యం కోసం కృషి చేస్తున్నామని ఏఎంఓహెచ్ డాక్టర్ విజయ్‌భాను తెలిపారు.

పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలి..

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ జీహెచ్ఎంసీ సర్కిల్ - 12 ఈఈ లాల్‌సింగ్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం ఈఈ లాల్‌సింగ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి మల్లేపల్లి డివిజన్ సమస్యలను వివరించారు. పెండింగ్ పనులను చేపట్టాలని జాఫర్‌ఖాన్ ఈఈని కోరారు.

కులగణన చేపట్టకపోతే కేంద్రంపై సమరమే..

- బీసీదళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

మాట్లాడుతున్న దుండ్ర కుమారస్వామి, తదితరులు

కాచిగూడ, జనవరి 31: బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీసీదళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. బుధవారం కాచిగూడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కులగణనపై బీజేపీ మంత్రులు, ఎంపీలకు ధైర్యం ఉంటే ప్రధానిపై ఒత్తిడి తేవాలని, బీసీల భావితరాల కోసం వెంటనే కులగణన చేపట్టాలన్నారు. ఈ విషయమై దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినప్పటికీ బీసీలకు ప్రజాస్వామ్యబద్ధంగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సరైన న్యాయం జరగడంలేదని ధ్వజమెత్తారు. కేంద్రం బీసీల పట్ల వ్యతిరేక వైఖరి మార్చుకోకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట తెలంగాణ బీసీదళ్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ, జనవరి 31: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ బీమా పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్ అన్నారు. ఆర్ఎఫ్‌పీటీసీ ఆధ్వర్యంలో కాచిగూడలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో కార్పొరేటర్ పాల్గొని మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ బీమా పథకానికి అర్హులైన కుటుంబాలు రూ. 5 లక్షల వరకు ప్రైవేటు, ప్రభుత్వ దవాఖానల్లో చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మనోజ్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, సుభాశ్‌పటేల్, మల్లికార్జున్, రమాదేవి, భీమ్

వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్, తదితరులు

రాజ్, రవియాదవ్, ఆర్.సంతోష్, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ అదృశ్యం

ప్రేమ్‌సింగ్(ఫైల్)

అబిడ్స్, జనవరి 31 : ఇంటి నుంచి వెళ్లిన ఆటో డ్రైవర్ అదృశ్యమైన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ అస్లం తెలిపిన వివరాల ప్రకారం.. శివమందిర్ ప్రాంతంలో నివసించే టి. ప్రేమ్‌సింగ్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. భార్యతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడు అదృశ్యం

అదృశ్యమైన షాబాజుద్దీన్

చార్మినార్, జనవరి 31 : ఇంట్లో నుంచి వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సయ్యద్ షాబాజుద్దీన్ ఖాద్రీ (25) అనే యువకుడు కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. జనవరి 29న ఉదయం ఇంటి నుంచి వెళ్లిన షాబాజుద్దీన్ తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు షాబాజుద్దీన్‌కుఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

క్రీడాకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

గోల్నాక, జనవరి 31 : క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో నిర్వహించిన ధనుంజయగౌడ్ వాలీబాల్ టోర్నమెంట్‌ను అర్జున అవార్డు గ్రహీత మునిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వరగౌడ్, ధనుంజయ్‌గౌడ్, సద్గురు, రజినీకాంత్, వెంకటేశ్‌గౌడ్, శంకర్, రజిని, అనిల్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో క్రీడాకారులతో వి.హనుమంతరావు

రైలు కిందపడి గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య

కాచిగూడ, జనవరి 31: కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రైలు కిందపడి గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 30 ఏండ్లున్న గుర్తుతెలియని యువకుడు బుధవారం డబీర్‌పుర రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్-1లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

తాజ్‌నగర్ నాలా పనులను పూర్తి చేయండి

నాంపల్లి నియోజకవర్గం విజయ్‌నగర్‌కాలనీలోని తాజ్‌నగర్ నాలా అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి డాక్టర్ ఖాసీం జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులను కోరారు. బుధవారం విజయ్‌నగర్ కాలనీ తాజ్‌నగర్ నాలా ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ సర్కిల్-12 ఈఈ లాల్‌సింగ్, జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ ప్రతినిధి డాక్టర్ ఖాసీం సందర్శించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు. స్పందించిన ఈఈ లాల్‌సింగ్ పనుల పూర్తికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

- అబిడ్స్, జనవరి 31

మహిళా వైద్యంపై అవగాహన

కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ బంజారాదర్వాజలోని మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం మహిళా వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి శ్రీనివాసరాజు, జువాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఎన్.తులసి పాల్గొని మహిళా వైద్యంపై పలు అంశాలను విద్యార్థినులకు వివరించారు. కామర్స్ అధిపతి డాక్టర్ జయశ్రీ, విజయలక్ష్మి, లలిత, నీరజ తదితరులు పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, జనవరి 31

వాటర్ వర్క్స్ ఉద్యోగుల సంఘం నుంచి ఇద్దరు తొలగింపు

ఆబిడ్స్, జనవరి 31 : యూనియన్ కార్మిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు వాటర్‌వర్క్స్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ తెలిపారు. గోషామహాల్‌లోని యూనియన్ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో రాంబాబు

మాట్లాడారు. రాజిరెడ్డి, జహాంగీర్ యూనియన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందును వారిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. బి.జైరాజ్, అక్తర్ అలీ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ఎల్లమయ్య, జంగయ్య, కొమరయ్య పాల్గొన్నారు.

ఏసీ గార్డ్స్‌లో కట్టడాల కూల్చివేత

నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ డివిజన్ ఏసీగార్డ్స్‌లో అనుమతి లేకుండా నిర్మించిన ఓ భవనంలోని అంతస్తులను జీహెచ్ఎంసీ సర్కిల్ -12 టౌన్ ప్లానింగ్ అధికారులు బుధవారం కూల్చివేశారు. టౌన్‌ప్లానింగ్ ఏసీపీ కృష్ణమూర్తి పర్యవేక్షణలో సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్‌రావు సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు. అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఏసీపీ కృష్ణమూర్తి హెచ్చరించారు.

- మెహిదీపట్నం, జనవరి 31

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

సుల్తాన్‌బజార్, జనవరి 31 : ఉస్మానియా దవాఖానాలో సీఏఎస్ ఆర్ఎంవోగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సుష్మ ప్రఖ్యాత ఢిల్లీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్‌లో డిప్లొమా ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌లో పీజీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా దవాఖానాలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ డాక్టర్ సుష్మకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు మరింత నైపుణ్యం సాధించి నిరుపేద రోగులకు కార్పొరేట్‌కు దీటుగా మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎస్ ఆర్ఎంవోలు డాక్టర్ సాయిశోభ, డాక్టర్ బండారి శ్రీనివాసులు, ఆర్ఎంవోలు డాక్టర్ సిద్ధిఖీ, డాక్టర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

'మోదీ సర్కార్ హటావో.. దేశ్ బచావో..'

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

రవీంద్రభారతి, జనవరి 31: మోదీ సర్కార్‌కు హటావో.. దేశ్ బచావ్.. అనే ఎన్నికల ఎజెండాతో దళిత బహుజన పార్టీ పార్లమెంట్ ఎన్నికలకు ముందుకెళుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ అన్నారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ అభ్యర్థులను దేశవ్యాప్తంగా నిలబెడుతామన్నారు. ప్రధాని మోదీ పాలనలో భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చారని ఆరోపించారు. దేశ సంపద అంబానీ, అదానీ, మార్వాడి కార్పొరేట్ దోపిడీ వర్గాలకు దోచిపెట్టారని ఆరోపించారు. ఆయన వెంట షేక్‌బాషా, సందీప్‌కుమార్, రవీందర్ నాయక్, డాక్టర్ వీఎల్ రాజు, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

తెలుగు వర్సిటీ ఉద్యోగికి సన్మానం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని చిత్రవాణి స్టూడియోలో ఆఫీస్ సబార్డినేట్‌గా రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఎస్. విజయ పదవీ విరమణ చేశారు. బుధవారం వర్సిటీ వీసీ ఆచార్య టి. కిషన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, విస్తరణ సేవా విభాగం ఇన్‌చార్జి రామ్మూర్తి, నృత్య గురువు డాక్టర్

వనజ, ఉద్యోగి సుధారాణి, తదితరులు యూనివర్సిటీలో ఆమెను ఘనంగా సత్కరించారు.

- తెలుగు యూనివర్సిటీ, జనవరి 31

PUBLIC NOTICE

Under the Instructions of My Clients i.e., 1. ATUL NAIK S/o. ASHOK NAIK, Aged about; 36 years, Occ; Pvt Employee, R/o. H.No. 23-6-846, Chandu Lal Bela, Opp Indane Gas, Sudha Talkies, Shah Ali Banda, Hyderabad. **2. ROHIT NAIK S/o. ASHOK NAIK,** aged about: 30 years, Occ; Profession, R/o. H.No. 23-6-846, Chandu Lal Bela, Opp Indane Gas, Sudha Talkies, Shah Ali Banda, Hyderabad is hereby intending to purchase the Property i.e., Housing Bearing Municipal No., H.No. 23-5-1034 & 1048/1(old Portion of house Nos. 23-5-1034 and 1048), admeasuring 83.00 Square Yards or equivalent to 69.39 Sq. meters situated at Murad Mahal Gowlipura, Hyderabad, From **Renuka Ralegoankar.,** who are the original absolute owner of the above said property. If anyone having objections regarding the said transaction please contact to the below addresses and Reply within the Period of 15 days.

Sd/- M/s. SIDDHANT SHIV SAGAR
Advocate
Off: Flat No. G3, Lotus Plaza Apts, Street No. 12, Himayath Nagar, Hyderabad, T.S.
Mobile; 8639460607,9030893249